క్లుప్తంగా

కుర్చీల వితరణ

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని గౌడ సంఘ కార్యాలయానికి ఆదివారం స్థానిక నాయకుడు ప్యాట రవి 30 కుర్చీలను ఉచితంగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు బోయిని స్వామి.. రవి సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అంజనేయులు, యూత్ అధ్యక్షుడు వసంత్, మాజీ ఎంపీటీసీ భిక్షపతి, నాయకులు వీరయ్య, వీడీసీ అధ్యక్షుడు రమేశ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాంచందర్, ప్రధాన కార్యదర్శి సంజీవ, రాములు, నర్సయ్య,మల్లయ్య, యాదగిరి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బీటీ రణదివే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు


నివాళులర్పిస్తున్న నాయకులు, కార్మికులు

జఫర్‌గఢ్: కార్మికోద్యమ నేత బీటీ రణదివే ఆశయ స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపడుతామని సీఐటీయూ మండల నాయకుడు కాట సుధాకర్ పేర్కొన్నారు. కార్మిక ఉద్యమ నేత సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే వర్ధంతిని మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ చరిత్రాత్మక కార్మిక ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కులు, చట్టాలను సాధించిన మహనీయుడు బీటీ రణదివే అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్మికుడు ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నల్లతీగల శ్రీను, సాకి నర్సింగం, కుల్లా రాంచంద్రు, మామిండ్ల మల్లయ్య, నీలం సురేష్, తాటికాయల యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం గ్రామంలో ఈనెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్న ముదిరాజ్‌ల ఆరాధ్యదైవమైన పెద్దమ్మతల్లి పండుగకు హాజరుకావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఇప్పగూడెం ముదిరాజ్‌లు ఆదివారం ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యేను హనుమకొండలో ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు లింగన బోయిన శ్రీనివాస్, మునిగెల రమేష్, గొడుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'సమష్టిగా పనిచేస్తాం'

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని రజక సంఘం నాయకులం అందరం ఇకనుంచి కలిసి సమష్టిగా పని చేస్తామని ఆ సంఘం నాయకులు పోచంపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రజక సంఘంలో చిన్నచిన పొరపాట్లతో రెండుగా చీలిపోయామని, కానీ ప్రస్తుతం అందరం కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. సమావేశంలో దేవరకొండ రమేష్, మల్లేష్, క్రాంతికుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం


బియ్యం అందజేస్తున్న మల్లయ్య తదితరులు

పాలకుర్తి: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో గాయాల మధు మృతి చెందాడు. కాగా, ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బచ్చన్నపేట: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే హమీద్ ఆదివారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన దాచేపల్లి నర్సింగారావు ట్రాక్టర్‌లో అక్రమంగా మండలంలోని సదాశివపేట గ్రామ వాగు నుంచి ఇసుకను తీసుకువస్తుండగా పట్టుకున్నామని అన్నారు. ట్రాక్టర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.

జనగామ: సంతోషిమాత ఆలయంలో..


బచ్చన్నపేట: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


చిల్పూరు: నష్కల్‌లో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం


దేవరుప్పుల: చిన్నమడూరు శోభాయాత్రలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


జనగామ: శ్రీరాంనగర్‌లో..


వైభవంగా రాములోరి కల్యాణం

శ్రీరామనవమిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆలయాల్లో మండపాలు, చలువపందిళ్లు వేసి అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని రాములోరి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. - సాక్షి నెట్‌వర్క్


లింగాలఘణపురం: జీడికల్ వీరాచలంలో పూజ చేస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్


జఫర్‌గఢ్‌లో సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు


చిల్పూరు: చిల్పూరు ఆలయంలో..


పాలకుర్తిటౌన్: పాటిమీది ఆంజనేయ ఆలయంలో పూజ చేస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు


కొడకండ్ల: రామాలయంలో..


జనగామ: కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు


జనగామ: గిర్నిగడ్డలో..


స్టేషన్‌ఘన్‌పూర్: అక్కపెల్లిగూడెంలో..


జనగామ రూరల్: పెంబర్తిలో..


బచ్చన్నపేట: బండనాగారంలో అన్నదానంలో పాల్గొన్న ఎస్సై ఎస్‌కే హమీద్


రఘునాథపల్లి: ఉత్సవ విగ్రహాలతో పల్లకీసేవ


నర్మెటలో..


స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెంలో..


పాలకుర్తి టౌన్: సోమేశ్వరాలయంలో..


తరిగొప్పుల: అక్కరాజుపల్లిలో..


జనగామ: బాలాజీనగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో..


జనగామ: 14వ వార్డులో..


జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి)లో..


జనగామ: గుండ్లగడ్డ ఉమామహేశ్వరాలయంలో..


కొడకండ్ల: లక్ష్మక్కపల్లిలో..


జనగామ: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


జనగామ: పాతబీటు బజారులో..

పాదయాత్రను విజయవంతం చేయండి

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరి

తరిగొప్పుల: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రజలకు వివరిస్తూ, వారిని చైతన్య పరచడానికి చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి కోరారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌లో భాగంగారాజ్యాంగ పరిరక్షణ సన్నాహక సమావేశం, పాదయాత్రను నేడు(సోమవారం) మండలంలోని బొంతగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 8వ తేదీన జాల్‌బాయితండా, కొత్తతండా, మాన్‌సింగ్ తండా, భోజ్యాతండా, 10న అంకుషాపూర్, సోలిపురం, వాచ్యాతండా, 11న పోతారం, అక్కరాజుపల్లి, 12న మరియాపురం, నర్సాపూర్, అబ్దుల్‌నాగారం, 16వ తేదీన మండలకేంద్రంలో చేపట్టడం జరుతుందన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


నర్మెట: జెండా ఎగురవేస్తున్న అనిల్


పాలకుర్తిలో..

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేతృత్వంలో 1980 ఏప్రిల్ 6వ తేదీన పురుడు పోసుకున్న పార్టీ నేడు దేశంలోనే అతిపెద్దపార్టీగా పాలన చేస్తోందన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చిల్పూరులో పార్టీ జెండాను ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు: ఈనెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్టలోని పార్టీ మండల నాయకుడు నారగోని రాజు ఇంటి వద్ద ఆదివారం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు మాలోత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ మండలంల నుంచి సభకు 5వేల మందిని తరలించాలని నాయకులకు సూచించారు. చిర్ర రాజు, బత్తుల రాజన్‌బాబు, కళకోల రజనీకుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజయ్య

పల్లెల్లో ఎల్లమ్మ పండుగ


బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు

దేవరుప్పుల: వేసవి వస్తే చాలు పల్లెల్లో ఎల్లమ్మల పండుగ సందడి కనిపిస్తోంది. ఆదివారం కడవెండిలో ఎల్లమ్మ పండుగలో భాగంగా పుట్టగమ్మేందుకు డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య పండుగ విశిష్టత తెలిపే ఆటపాటలతో ప్రదర్శనగా వెళ్లారు. ఈ సందర్భంగా పూజారీ బొట్టు ఇంద్రస్వామి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఎల్లమ్మను కొలిస్తే కుటుబం సుభీక్షంగా ఉంటుందన్నారు. రెండు సీజన్లలో వ్యవసాయ పనులు చేసుకునే రైతులకు ఇలాంటి వేసవి పండుగ బంధు, మిత్రుల కలయికకు వేదిగా మారుతుందన్నారు. గ్రామస్తులు తదితరులు పల్గొన్నారు.

గుడిలో చోరీ

జఫర్‌గఢ్: శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రేణుకా ఎల్లమ్మ గుడిలో చోరీకి పాల్పడిన సంఘటన మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌడ సంఘానికి చెందిన రేణుకా ఎల్లమ్మ గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ప్రవేశించి హుండీ పగులకొట్టి నగదు ఎత్తుకెళ్లారు. కాగా, ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు కోరుకొప్పుల రాజుగౌడ్, ఉపాధ్యక్షులు పులి ధనుంజయగౌడ్, డైరక్టరర్లు బొల్లిపెల్లి రాజుగౌడ్, వడ్లకొండ మధుగౌడ్ తెలిపారు.

నేడు బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో నేడు(సోమవారం) సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్‌లో మధ్యాహ్నం 1 గంటకు సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కార్యకర్తలు, నాయకులు సకాలంలో అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా రవీందర్


రవీందర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: కొడకండ్ల పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా మసురం రవీందర్ విజయం సాధించాడు. హోరాహోరీగా బ్యాలెట్ పద్ధతిన జరిగిన ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించాడు. గతంలో సంఘ సభ్యులంతా ఏకాభిప్రాయంతో అధ్యక్షుడిని ఎకగ్రీవంగా ఎన్నుకొంటుండగా ఈసారి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పోటీ నెలకొంది. దీంతో బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహించాలని నిర్ణయించుకోగా అధ్యక్ష పదవికి మసురం రవీందర్, పసునూరి నవీన్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. నిర్దేశించుకొన్న షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పద్మశాలి మార్కండేయ భవనంలో ఎన్నికల అధికారులు దోర్నం ప్రభాకర్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఉమేష్‌లు వ్యవహరించి ఓటింగ్ నిర్వహించారు. మొత్తం 264 మంది ఓటర్లకు గాను 217 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించగా పోలైన 217 ఓట్లలో రెండు ఓట్లు చెల్లుబాటు కాకపోగా 215 ఓట్లలో మసురం రవీందర్‌కు 114 ఓట్లు రాగా పసునూరి నవీన్‌కు 101 ఓట్లు వచ్చాయి. 13 ఓట్ల తేడాతో రవీందర్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

రవీందర్‌కు అభినందనలు..

పద్మశాలీ సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన మసురం రవీందర్‌ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు అభినందించి సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌తో పాటు మండల కాంగ్రెస్ నాయకులంతా కూడా రవీందర్‌ను అభినందించారు. సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ అభివృద్ధి కోసం పనిచేస్తానని, తన గెలుపుకు సహకరించిన వారందరికి రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

సెలవు రోజుల్లోనే పనులు

నోటీసులతో సరిపెడుతున్న జీపీ కార్యదర్శి


సిద్ధంగా ఉన్న రెడిమిక్స్ వాహనం

తరిగొప్పుల: తన ఇంటి పక్కన నిర్మాణమవుతున్న ఇల్లు గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా, గ్రామ పంచాయతీ స్థలం, వర్షపు నీరు వెళ్లే కాల్వ(ఒర్రె)పై నిర్మిస్తున్నారని గత కొన్నిరోజులుగా గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడు. కానీ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు. సదరు నిర్మాణదారుడు సెలవు దినాల్లో పనులు చేసుకుంటూ భవనం స్లాబు దశకు తీసుకువచ్చాడు. ఇది మండలంలోని అంకుషాపూర్ గ్రామపంచాయతీ అధికారుల పనితీరుకు నిదర్శనం. గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు నాగపూరి రమేశ్ తన ఇంటికి సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా వర్షపు నీరు వెళ్లె కాల్వ(ఒర్రె)పై మహ్మద్ సలీం అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని మార్చి 19వ తేదీన అంకుషాపూర్ ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో వారు ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి అమనగంటి మహేందర్ భవన నిర్మాణదారుడికి నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న వ్యక్తి వాటిని బేఖాతరు చేస్తూ నాటి నుంచి సెలవు దినాల్లో నిర్మాణ పనులు నిర్వహిస్తున్నాడు. దీంతో అప్పుడు కొంత, అప్పుడు కొంత అన్నట్టుగా భవనం స్లాబు దశకు వచ్చింది. ఆదివారం శ్రీరామనవమి దృష్టిలో పెట్టుకొని సెలదు దినం కావున అధికారులు ఎవరు ఉండరని గ్రహించిన సదరు నిర్మాణదారుడు రెడీమిక్స్ వాహనాలను తెప్పించి స్లాబు పోయించాడు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా గతంలో మహ్మద్ సలీంకు చెందిన పట్టా భూమి నుంచి బీటీ రోడ్డు వేయడం జరిగిందని, తాను ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకుంటానని తెలిపాడని, అందుకు తాము అనుమతి ఇవ్వలేదని తెలిపారు. నోటీసులు ఇచ్చినప్పటికీ సదరు వ్యక్తి నిర్మాణం చేపట్టడం జరుతుందన్నారు. తహసీల్దార్, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.


స్లాబు దశకు చేరుకున్న ఇంటి నిర్మాణం